# "అనుమానం"

రచన
పి. వి. రత్నం

—:o:—

అసలు అనుమానం కలగకూడదేగాని. కలిగిందంటే చాలా చిత్ర విచిత్ర పరిణామాలకు దారితీస్తుందనడంలో సందేహంలేదు. "అనుమాన" మంటే ఇంకొకవిధంగా చెప్పాలంటే స్వీయ అభిప్రాయం. అభిప్రాయం తొందరలో ఏర్పడితే- జాగ్రత్తగా ఆలోచించుకోకుండా వుంటే- ఎంతపనైనా చేసితీరుతుందనే చెప్పాలి

అనుమానం అనేది ఇప్పటిదేకాదు. అసలు మొదటినుంచి వుందనే చెప్పాలి భారతంలోనూ- రామాయణంలోనూ- "ఈ అనుమానం" పీడించిందికూడా. అందుకేగాపాపం, "సీత" అగ్నిలో ప్రవేశించవలసివచ్చింది. ఇలాంటి ఉదాహరణలు ఎన్నైయినా చెప్పవచ్చు.

ఇక పోగా ప్రస్తుత పరిస్థితుల్లో ఈ అనుమాన పిశాచి ఎన్నెన్ని రూపాలుదాల్చి, ఎంతెంత పనులు చేయిస్తున్నదో చర్చించుదాం. మొన్న మా కాలేజీలోని ఒక అందమైన అమ్మాయి అబ్బాయి మాట్లాడుకున్నారట మలబార్ హోటల్ ప్రక్కసందులో. అది ఏ కొంటెకోణంగి చూశాడో. టాంటాం వేశాడు పిల్లలమధ్య. ఇంకేముంది, కాలేజి తెల్లటిగోడలపై ఆ అబ్బాయి అమ్మాయిల పేర్లు "లైలామజ్ను" లంటూ చిత్రించారు.

అదేమి చిత్రమోగాని రైలుప్రయాణం చేస్తున్నప్పుడు టిక్కెట్టుకలెక్టరు సరాసరి ఎవరిదగ్గర టిక్కెట్టువుండదో వాళ్ళదగ్గరకే వెళ్తాడు ముందుగా. అనుమానం రైటైపోయింది.

అదంతా ఎందుకండీ, బొంబాయిలో మొన్న లాయర్ అలీ అనే అనుమానంతో ఒక సాహెబ్‌ను అరెస్టుచేశారు. వాడు ఒక తేగోల ... ఏమి చేస్తారు మొన్న మావూరిలో త్రాగారనే అనుమానంతో ఒకవ్యక్తిని అరెస్టుచేసి తీసుకొని వెళ్ళిపోయారు.

అదంతా ఎందుకండీ. లక్ష్మమ్మ చిత్రం చూడండి. పాపం అనుమానంకొద్దీ భర్తనుహా ఇల్లాలును చంపివేశాడు ఉద్రేకంలో ఈ అనుమానం ఆడవాళ్ళమీద ఎక్కువగావుంటుంది

అనుమానం అన్ని వేళలా వుంటుంది. అందుకే నెహ్రూ వద్దంటున్నా ఆయనవెంట బోలెడంత పోలీసు బలగాన్ని వుంచుతున్నారు. మొన్న ప్రకాశంగారి వెంట ఆయుధ రక్షక భటుల్ని వుంచాలంటూ ఒక పెద్దమనిషి కోరారు. కారణం ఆయన్ని హత్య చేయాలని వుద్దేశ్యం వున్నట్టు అనుమానం.

అనుమానం అసువులు గోల్పోవడానికీ, అరెస్టులకు, అనుమానాలకు, అధర్మాలకు, అక్రమాలకు దారితీస్తుంది ఒక్కొక్కసారి. మొన్న రామాలయం కట్టించారు. అందులో బాగా పాత్ర తీసుకొన్న వ్యక్తి లేదన్నా "అయిదు వేలు" గుటకాయిస్వాహా చేసివుంటాడని ఊరంతా అట్టుడికినట్టయిపోయింది

మొన్న ఒక అమ్మాయితో మాట్లాడినాను. అది నా మిత్రుడుచూసి ఏమి మాట్లాడినావన్నాడు- ఊరికే ఏమీలేదు, కులాసాగా వున్నారా యనిప్రశ్నించానన్నా. వాడికి నామీద అనుమానం కల్గింది, మాట్లాడ్డం మానివేశాడు- ఏమి చేస్తా? ఏజంట్లు ఎంతడబ్బు తినివేస్తున్నారోయని మేనేజరుకు అనుమానం, భర్త షికారుకుపోయి త్వరగా రాకపోతే అర్థాంగికి అనుమానం, పరీక్షహాలులో విద్యార్థి దిక్కులుచూస్తు, క్రిందికిమీదకూ పరికిస్తువుంటే, హాలులోని వాచరకు కాపీచేస్తున్నాడని యనుమానం-

అనుమానం విశ్వరూపాలు ధరిస్తుందనుకున్నాం- చాలా నవ్వుకూడా కలిస్తువుంటుంది- మొన్న నేను మిత్రులుదగ్గర కూర్చొనివుంటే మా నాన్నగారు ఆదారినే పోతున్నారు- మిత్రులంతా ఐ జి అర్ ఇంజనులవలె పొగ వదలుతున్నారు- నేనుకూడా కాల్చుతున్నానని మా నాన్నగారి యనుమానం- ఇంటికి వెళ్ళినతర్వాత పెద్దగొడవ .

ఇన్ని విషయాలు ఎలా వ్రాశానంటూ మీకనుమానం, ఇదంతా ప్రచురిస్తారాయని నాకనుమానం. .అంతా అనుమానం.